1951



జెమినీవారి

# మంగళ

తెలుగు

ఈ పుస్తకము వెల 2 అణాలు.

# మంగళ (తెలుగు)

## పాత్రలు

| | |
|---|---|
| భానుమతి | మంగళ |
| రంజన్ | సుగుణపాల్, జయపాల్ |
| సూర్యప్రభ | కుంజు |
| టి. ఆర్. రామచన్ద్రన్ | సింగారం |
| నారాయణరావు | కాసా |
| దొరైస్వామి | వెంకటాచలం |
| కొళత్తు మణి | దొమ్మరి |
| కృష్ణమూర్తి | డిప్ప |
| ఇంద్రా ఆచార్య | రతి |
| టి. ఇ. కృష్ణమాచార్య | రాజు |
| శ్రీవాత్సవ వెంకటేశ్వరరావు | మంత్రి |
| సురభి కమలాబాయి | సింగారం తల్లి |
| విజయరావ్ | సాధువు |
| లక్ష్మనన్ | కాపు కుఱ్ఱవాడు |
| పవాన్ సరిన్ | చిన్న జయపాల్ |

మరియు

జమినీ యువతీ యువకులు.

# మంగళ

## కథాసంగ్రహము

పురుషునిపై ప్రతిజ్ఞ చేసిన ఒక స్త్రీ గాథ.

మంగళ ఒక అందమైన మంచి పిల్ల—కలిగిన యింటి కాపు పిల్ల. కాని నిముషంలో పెల్లుబికే స్వభావం కలది. ఒకరోజున ఆమె తన పావురాలతో ఆడుకుంటూవుంటే—ఒక పావురం ఎగిరి పోయి రాజుగారి తోటలోకి పోతుంది. మంగళకూడా దానివెంటనే పోతుంది. చపలచిత్తుడైన యువరాజు ఆమెను చూచి బలవంతం చేయబోతాడు. మంగళ తిరస్కృతి అతణ్ణి యింకా రెచ్చ గొడుతుంది.

మంగళ పొలంలో వున్నదని తెలుసుకుని అతడు అక్కడికి పోయి పరాభవింపబడతాడు. ఆ కోపంలో తాను మంగళనే వివాహం చేసుకుని, బ్రతికినంతకాలం ఆమెకు దాంపత్య సౌఖ్యం లేకుండా చేస్తానని శపథం పడతాడు. ఆ విధంగా యువరాజు తన్ను పెళ్లాడినట్లయితే, అతనికి తెలియకుండా, అతనికే ఒక కొడుకును కని, ఆ కొడుకుచేత అతణ్ణి కొరడాదెబ్బలు కొట్టిస్తానని మంగళ ప్రతిశపథం చేస్తుంది.

వివాహం జరుగుతుంది. శోభనపురాత్రి గదిలో విజయ గర్వంతో యువరాజు మంగళను పరిహసిస్తాడు. మంగళ తన అహాన్ని చంపుకుని—గతాన్ని మరచిపొమ్మని బ్రతిమాలుకుంటుంది. యువరాజు పెడచెవిని బెట్టి ఆమెను ప్రత్యేకంగా ఒక అంతఃపురంలో ఖైదు చేస్తాడు.

మంగళ తన భర్తకు తగినట్టు బుద్ధిచెప్ప నిశ్చయించుకొని, తగిన పన్నాగం పన్నుతుంది. తనువున్న అంతఃపురానికీ, తనయింటికీ ఒక సొరంగం తవ్విస్తుంది రహస్యంగా—తండ్రి సహాయంతో. ఎవరికీ తెలియకుండా తని యింటికి వచ్చి నాట్యం నేర్చుకుంటుంది. దొమ్మరిపిల్లగా వేషం వేసుకొని, తానెవరో తెలియనీయకుండా, తన భర్తను వశంచేసుకుంటుంది.

మంగళకు పుట్టిన కుమారుడు తాత యింట్లో పెరుగుతూ వుంటాడు. అతనికి యిరువది ఏండ్లు వయస్సురాగా మంగళ తన చరిత్ర చెప్పుకుంటుంది. కుమారుడు తల్లి శపథం నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేస్తాడు. చాకచక్యంగా తన తండ్రిని బంధించి నిండు సభలో తల్లి శపథం పూర్తిచేస్తాడు. యువరాజు మంగళను ఆదర్శస్త్రీగా గ్రహిస్తాడు; కాని మంగళ పొందినది విజయమేనా?



# "MANGALA" — SYNOPSIS

## THIS IS A TALE OF A WOMAN'S CHALLENGE TO A MAN

Mangala is the well-meaning, beautiful daughter of a well-to-do farmer, but she has a temper that flares up at the slightest touch. One day while playing with the pigeons in her backyard, one of them flies away. She follows it to the palace of the local prince. The prince, who is very dissolute, sees her and tries to molest her, but gets a sound rebuff that only serves to increase his passion.

Understanding that she is in the fields alone, he goes and again tries, which results in painful humiliation for him. In rage he challenges that he will marry her and shut her away in a prison for life and deny her the joys of marriage. She retorts that if she is forced into a marriage with him and shut away in a prison, even then she will get a son by him without his knowledge and have him whipped by that son.

The marriage takes place and that night the victorious prince taunts and humiliates Mangala. Swallowing her pride, she pleads with him to forget the challenge born of foolish anger. The prince, however, laughs at her and keeps her closely guarded in a separate palace.

Mangala now is determined to devise ways and means to fulfil her challenge and get her husband to realise the error of his ways. She induces her father to build a secret tunnel between the palace and her house. Once she gained access to her house without anybody knowing it, she learns dancing. Disguised as a gypsy she dances before her dissolute husband and gains his favour without his knowing who she is.

A son is born and is brought up by her father in his house. When he is twenty, Mangala tells him her tale, and he vows that he will fulfil her challenge soon. By his cleverness, he traps his own father and fulfils his word to his mother in the assembly hall before many spectators. Mangala thus wins and her husband realises her greatness. But is it victory that Mangala won?



# మంగళ - పాటలు

1. మంగళ

ఝనన ఝనన ఝనన
అని అందెలు ధ్వనిచేయగా
గోపకుమారా ఇటు రావేమిరా
వెన్నను రుచి చూడరా॥ ఝనన॥

వలపు పాట పాడి ఇది తీసినానుగాన
ఇదియె సదా ప్రియముగదా నీకు జగతిలోన
రుచిచూడవు పయిదానవా॥ ఝనన॥

నీ మురళీగానమిదే మించెనే
నా శరీరమేమో పులకించెనే
నను చేకొనవా, నీ ప్రేమిదేనా, ప్రేమిదేనా
నిను నమ్మినదాన, బాలనుగానా
రావేలా, జాగేలా, గోపాలా, నన్నేల॥ ఝనన॥





2. మంగళ

ఓహో! ఓ పావుర మిలా రావేలా
కూ కు హుకు్క—హూ, కూ, కూ అని రావేలా॥
ఓ! అటులే పోయే వేలా—ఓ—రావేలా
ఎగురుటెలా నే చూపెదరావా—రావేలా॥
తియ్యనివౌ నా కలలే, నా లోకము కాదా।
రాడేలా కలలో నీ రాజా
మనసేదో మాటాడె, మేనేమొ పుల్కరించె
ఓ! సరదా తీరే లేదా—ఓ—రారాదా।
ఇకనైనా రా మనసే రాదా—రారాదా॥

3. మంగళ

ఆనందమాయె పరమానందమాయె
పైరులతో పంటలతో ఆనందమాయె
తనివార, కనియాడ—ఆనందమాయె
ఘల్ ఘల్ ఘల్—ఝల్ ఝల్ ఝల్—ఇక
సుఖములు మీరె—మన బాధలు తీరె
వినగదే కనగదే గాలిపాట వినగదే
పూల మేలు కనగదే
వేడుకతో ఆడవే—కూడి పదము పాడవే
మన పొలమే మన బలము
ఇపుడీ ఇలలో ఇదియే భాగ్యము॥



4. మంగళ

దిగులు పడకు బేలా
మది బిగువుపీడ కీ లీలా
ఎటు లేమి బాధలైనా!
కారు మేఘముల పారగ ద్రోలి
కళాపూర్ణుడై వెలిగే చంద్రుని
కన్నులార గనుకాలము త్వరలో
కలుగును కలుగును—కలవర మేల॥
శపథము నెన్నడు మఱవకుమా
సత్యము గెలుచుట నిజము సుమా
వలపుల తీయని ఫలమిక నీదే
లే లెమ్మిక సందియ మేల॥

5. సాధువు

ఇల్లువాకిలి నాది ఇల్లాలు నాదనుచు
ఏల భ్రమసితి వయ్య మనసా॥
కాలుని వలలోన కానకను చిక్కితివి
కడ తేరు టే త్రోవ మనసా॥
తనయులు చుట్టాలు తనవారు యని నమ్మి
తలపోయకే వెఱ్ఱి మనసా।
తనువు విడిచి వెళ్లే సమయంబు లోపల
తన వెంట రారెవరు మనసా॥
మేటి స్థానములోను మేటి స్థానమునందు
సూటి తప్పక చూడు మనసా॥
పరభామలను జూచి పరద్రవ్యముల
పరుల దూషింపకే మనసా। [గోరి
శరణాగతత్రాణ బిరుదుగలిగిన గురుని
సేవించవే వెఱ్ఱి మనసా॥





6. మంగళ

తెలివిలేని పంతమూని
వెతలపాలై పోతినే
దారియేమో కననే॥
తరుణప్రాయపు లే గులాబీ
తావి లేకే వాడగా
హృదయమంతా పీడగా నా
కోర్కెలన్నీ పాడుగా॥
చెరనె జీవితమేగునా—సుఖ
మన్న నేమో చూడనా
శపథమే గతి సాధ్యమో—ఈ
నిందయే గతి బాయునో
కలల చూచిన గాలిమేడలు
కల్ల లే యైపోవునా॥

7. కుంజా

నా రూపము వయసు—ఒహో ఇదేమి సొగసు
జగాన నెందు లేదుగా మరుండబోదుగా
నా రూపమే—ఏక్ దో తీన్
నా రూపులోని అందము—నా చూపులో చందము
నా తీరు నా సొరుతోడనే—లోకాల పాలింతునే
అందమైన నా మాట—పొందికైన నా పాట
ఉందా మరే యెడ
నా సాటి బోటి లేదుగా మరుండబోదుగా
నా రూపమే—ఏక్ దో తీన్



ఈ నా విలాసమింతచూచిన—ఏ యోగి నోరూరడో
నా కన్ను సోకినతోనే—ఏ రాజు నన్ను కోరడో
ఈ యెదలో పొంగేమొ—ప్రాయములో రంగేమొ
ఇదియే వికాసమో
ఈ యంద మెవడు పొందునో ఆనంద మొందునో
నా రూపమే॥

8. సింగారం

ఉన్నదోయ్ పిల్ల ఉన్నదోయ్
చిన్న దున్న దోయ్
భూలోక రంభలాగ॥
కన్ను గిలికే చెయ్యి కదిపే
నన్ను చూచి మెల్ల నవ్వె
భూలోక రంభలాగ॥

9. కుంజా - సింగారం

ఇదిగో నే మారుకటారీ
వినోదింతున్ మదిన్ జేరి—యెదన్ దూరి
మరిమరి బాగా నూరానోయ్
మదిం జేర, యెదన్ దూర॥



హా—చేయి విసరకోయీ—
నీమనసు నిలపకోయీ
హా—చేయి విసరకు—
మనసు నిలుపకు
కనులు కలపకోయీ--



పాట పాడుతూ ఆటలాడి—మది
చూరగొందునోయీ—
ఇదెనే చాటేమాట ఖరార్
ఖబర్ దార్, ఖబర్ దార్, ఖబర్ దార్
ఓహో భారీ మీసాలయ్యా—జమాదార్
హవిల్ దార్—ఖిల్లేదార్
నను తీసుకుపో నదిపై షికార్
గోదారికో కావేరికో
నిను గారడి చేస్తానోయ్
పలు రంగురంగు తీపితీపి ఫలములతో నీ
జోలీ నింపేస్తా రావోయ్—షికారు పోదాము॥
ఓహో బొజ్జసెట్టిగారూ—సాహుకార్
మాలక్ దార్ జాగీర్దార్
నను తీసుకుపో సోనాబజార్—చాందీబజార్
మోతీబజార్ నిను గారడి చేస్తానోయ్
ఆడ—బేడలు మాడలు రూకలతో
నీ సంచీనింపేస్తా—రావోయ్ బజారు పోదాము
అయ్యా శాలువ పంతులుగారూ—నమస్కార్
మరీమరీ నమస్కార్—నను తీసుకుపో శేషాద్రికి
సింహాద్రికి—భద్రాద్రికి—నిను గారడి చేస్తానోయ్
ఆడ—తీపితీపి లడ్డు ఫేణీ బరఫీతో నీ పళ్లెం నింపేస్తా
రావోయ్ జాతర పోదాము॥



10. మంగళ

అయ్యయ్యయ్యో సెప్ప సిగ్గు ఆయెనే
అయ్యమీద మనసు పోయెనే
మెల్ల మెల్ల గుండె కరగిపోయెనే
చూస్తు కాలు కదలదాయెనే
చెయ్యి చుట్టి నిన్ను కట్టివేస్తునా
కన్నులోనె ఖైదుచేస్తునా—
తెయ్యితక్కలాడి కళ్లు మూస్తునా
కన్ను గీటి నిన్ను చూస్తునా
కనుగోరాదా—ఇటు రారాదా
జత కారాదా—మనసీ రాదా
నీలికొప్పు పూలతావి వీసునే
గొంతులోనె చిల్క కూసునే
చూసి కళ్లు రెండు వలవేసునే
నా మనసు నిల్చి నిన్నే చూసునే
నా నడకలకేం—నడలందంకేం
నా నడుమునకేం—నడుమందంకేం
నా కన్నులకేం—కనుసైగలకేం
మోము సొగసుకేం—మేని బిగువుకేం
ఆటలకేం—మాటలకేం—సీటులకేం—గోటులకేం
తళుకు చిలుక కులికి పలుకు॥

11. మంగళ

జయమే మనకు జయమే
భయము నేటితో తొలగెనే
ఇకను మదిలోని కొద తీరెనే
ఖైదు బాధ కడతీరెనే
శపథ మికమీద నెఱవేరెనే
ఆడనా, పాడనా, నాయనా, ఆడనా,
నా జయమంతట చాటనా॥





12. మంగళ

నీవే కదా నా భాగ్యము—చిన్నినాయనా!
రావేలా—వేళాయె—కన్ననాయనా
బాలా నిదురపోవేమిరా
ఏరా ఇటులీ నవ్వేమిరా
నిను గాంచగ మాయమాయె చీకాకులహా!
చెరసాలయె మారిపోయె పూదోటనగా॥ జోజో॥
జయమె గద నా కికమీద నిజమె కాదా
అవమానము తీరెనుగాదా—ముదమె కాదా
కనుమూయు వేళ గదరా పోరా నిదురా
కలగాంచి మేలుకొనర—పోరా నిదురా॥ జోజో॥

13. సింగారం - కుంజూ

సిం:—ఓపిల్ల ఓపిల్ల ఓ పిల్లా॥
కుం:—ఏమయ్యా, ఏమయ్య, ఏమయ్యా
సిం:—హాయిగా నున్నదే రేయి పోతున్నదే
పిల్ల రావేమే రావేమే పిల్ల రావేమే।
కుం:—నిద్దరొస్తున్నదోయ్, కన్నుమూస్తున్నదోయ్
చాలుపోవోయీ, పోవోయీ, చాలుపోవోయీ
కుం:—చాలుచాలు పోపోరా, సిగ్గులేదేమిరా
రాజాలనురా—నిద్దరొచ్చేరా
సిం:—ఇట్టు తోసెదవే బెట్టు చేసెదవే
దయ మానెదవే పిల్లా పదవే



కుం:—చాలుపోవోయీ, పోవోయీ, చాలుపోవోయీ
సిం:—పిల్లరావేమే, రావేమే పిల్లరావేమే
సిం:—నిన్నే నమ్మినానే చాలా చాలా నన్ను పొమ్మనకే
రాణీ, నన్ను పొమ్మనకే
కుం:—నాకు నీమీదేమో ప్రేమగలిగె నమ్ము నిజముగా
రాజా నమ్ము నిజముగా
సిం:—నే నాట నువ్వే పాట
కుం:—నే రాగం నువ్వే తాళం
సిం:—నువ్వసలు నేనే వడ్డి
కుం:—నువ్వుప్పు నేనే కారం
కుం:—ఊహా తెలిసిందిలే ఎవరేమందురో
ఇక [illegible]॥ నిద్ద॥
సిం:—హాయిగా॥.........
కుం:—ఓహోహో వట్టి మట్టియె బంగారమైపోయె
సిం:—నీవల్లె సింహం అంతటి నేను పిల్లిగ నై పోతి
కుం:—బలె నేర్చావోహో మాట
సిం:—నువ్వు చూపిందేగా బాట
కుం:—ఈ ఆటలకేమి పోవోయీ
సిం:—సరే పోదాం నువ్వు రావేమే
ఇద్దరు:—జోడు కూడి ఆడుదాం
తనివితీర పాడుదాం
లోకమంతా చాటుదాం
కన్ను గీటుదాం॥



# మంగళ (తెలుగు)

## జమినీ చిత్రము

| | |
|---|---|
| కథ | జమినీ కథా సంఘం |
| పాటలు, మాటలు | తాపీ ధర్మారావు |
| సంగీత దర్శకుడు | ఎం. డి. పార్థసారథి |
| అసోసియేట్స్ | ఈమని శంకరశాస్త్రి |
| | బి. ఎస్. కల్లా |
| ఆర్కెస్ట్రా | జమినీ |
| నృత్య దర్శకులు | జయశంకర్ |
| | ఏ. కే. చోప్రా |
| కథా దర్శకుడు | సయ్యద్ అహమ్మద్ |
| సహాయుడు | జే. జ్ఞానాయుధం |
| సెటింగ్సు పర్యవేక్షణ | ఎమ్. ఎస్. జానకీరామ్ |
| సెటింగ్సు | పి. కే. వేణు |
| రంగాలంకరణ | కే. పి. శంఖరన్ కుట్టి |
| | ఎన్. జే. కన్నయ్య |
| వస్త్రాలంకరణ | ఎన్. శ్రీరాములు |
| | టి. ఎన్. రామమూర్తి |
| | ఏ. గోవిందన్ |
| వేషాలంకరణ | సహదేవరావ్ ఎస్. తప్కిరే |
| సహాయులు | బి. రామకృష్ణారావ్ |
| | పి. సి. సి. పిళ్లై |
| | వి. నరసింహారావ్ |



| | | |
|---|---|---|
| ఛాయా దర్శకుడు | : | కమల్ ఘోష్ |
| ఛాయా గ్రాహకుడు | : | రాజాబాదర్ |
| సహాయుడు | : | అలోషియస్ విన్సెంట్ |
| లైటింగ్ | : | ఎమ్. కే. కన్నన్ |
| స్టిల్సు | : | ఆర్. సోమసుందరం |
| శబ్ద దర్శకుడు | : | సి. ఇ. బిగ్సు |
| శబ్ద గ్రాహకుడు | : | ఎస్. సి. గాంధీ |
| సహాయులు | : | కే. సి. శేఖర్ |
| | : | జి. సుందరరామన్ |
| ఎడిటింగ్ | : | ఎమ్. ఉమానాథరావు |
| సహాయుడు | : | జే. బాలకృష్ణన్ |
| ప్రాసెసింగ్ | : | వి. రామస్వామి |
| సహాయులు | : | ఆర్. రంగస్వామి |
| | : | యు. [illegible]ధాకృష్ణన్ |
| దర్శకుడు | : | చం[illegible] |
| అసోసియేట్ దర్శకుడు | : | సి. శ్రీనివాసరావు |
| సహాయ దర్శకుడు | : | కిట్టప్పా |

తయారుచేసినది :

జెమిని స్టుడియోస్, మద్రాస్.



The Jupiter Press, Ltd., Madras.